సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,22 నవంబర్ 2023

సిఎం జగన్‌తో ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు భేటీ

ఏలూరు/నూజివీడు, మేజర్‌న్యూస్ : ఏలూరు జిల్లాలోని నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని మంగళవారం తాడేపల్లిలో ముఖ్యమంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి ఇటీవల నూజివీడు లో అసైన్డు, లంక భూముల రైతులకు పట్టాలు పంపిణీ చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కార్యక్రమం విజయవంతం కావడం, నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి పలు హామీలు ఇచ్చి, వాటిని నెరవేర్చే దిశగా కృషిచేయడంపై సీఎం వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద రైతులకు భూములపై శాశ్వత హక్కులు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఒక చారిత్రతకమైన అంశమని, ఇందువల్ల నూజివీడు నియోజకవర్గంలోని ఎంతో మంది నిరుపేదలకు లబ్ధి కలుగుతుందని వారి తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశానని ఎమ్మెల్యే చెప్పారు.నూజివీడు నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి అందించిన హామీలపై నియోజకవర్గ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని ముఖ్యమంత్రికి వివరించానని ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు తెలియజేసారు.

వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతానికి కృషి

అధికారులతో సమీక్షించిన కేంద్రసాంస్కృతిక మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ఉమా నండూరి

ఏలూరు,మేజర్‌న్యూస్:జిల్లాలోవీక్షిత్‌భారత్‌సంకల్పయాత్ర విజయవంతానికి అధికారులంతా చక్కటి సమన్వయంతో ప్రత్యేక కృషి చేయాలని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ఉమా నండూరి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తో కలిసి ఈ కార్యక్రమ నిర్వహణకు జిల్లాకు ప్రత్యేక పర్యవేక్షకులుగా నియమితులైన కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీఉమా నండూరి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వివిధశాఖల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హులైనప్పటికీ ఇప్పటివరకు సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందని లబ్ధిదారులను గుర్తించి వారికి లబ్దిచేకూర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర పేరిట ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నదన్నారు. ప్రధానంగా ప్రభుత్వ పథకాలను ప్రోత్సహించేందుకు వీక్షిత్ భారత్ సంకల్పయాత్రను భారత ప్రధాని ఈనెల 15న ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యంగా బ్యాంకర్లు, పోస్టల్,కృషి విజ్ఞాన కేంద్రం తదితర అధికారులు ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ముఖ్యంగా బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆమె స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలోభాగంగాహెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. కేంద్ర పథకాలు పొందిన లబ్దిదారుల అభిప్రాయాలు సాధించిన ప్రగతిపై వివరాలు సేకరించాలని ఆమె సూచించారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేందుకు సంకల్పించిన వీక్షిత్ భారత సంకల్పయాత్ర నిర్వహణకు సర్వ సన్నద్ధంగా ఉన్నామన్నారు.ఇందుకు జిల్లా, మండల,గ్రామస్థాయిలోపటిష్టమైనకార్యచరణ రూపొందించామన్నారు.ఇప్పటికే జిల్లా, మండలస్థాయిలో శిక్షణా కార్యక్రమాలు పూర్తయ్యాయన్నారు.జిల్లాలో547గ్రామ పంచాయితీలు ఉన్నాయన్నారు. అదే విధంగా జిల్లాస్థాయిలోని వివిధ శాఖల అధికారులతోపాటు కేంద్ర ప్రభుత్వ శాఖలైన బీఎస్ ఎన్ఎల్, నాబార్డ్, ఆయిల్ ఫామ్, వంటి సంస్థల్లో అధికారులను కూడా భాగస్వాములను చేశామన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమం పటిష్టంగా నిర్వహించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమానికి జిల్లాలో స్వాగత్ కమిటీ, సాంస్కృతిక కమిటీ, ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.ఎస్.ఎస్. సుబ్బారావు, ఏలూరు ఆర్ డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, జిల్లా పంచాయితీ అధికారి తూతిక విశ్వనాధ్ శ్రీనివాస్ లతో పాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, యంపిడిఓలు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు మరింత ప్రోత్సాహం

జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

భీమవరం,మేజర్‌న్యూస్ : మత్స్యకారులకు అవసరమైన మరింత ప్రోత్సాహం అందిస్తామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఓపెన్ ఆడిటోరియం లో ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికిజిల్లాకలెక్టర్ పి.ప్రశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను మత్స్యకార కుటుంబాలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని ఆర్థికంగా బలోపేతమై ప్రతి ఒక్కరూ మరింత అభివృద్ధి చెందాలన్నారు. చేపలు తినడం వల్ల మీ ద్వారా అందరికీ ఆరోగ్యాన్ని అందిస్తున్నారని కితాబు ఇచ్చారు. కొత్త సాంకేతికను ఉపయోగించుకుని చేపలను నాణ్యతగా సాగు చేసుకోవాలని, వాటికి మార్కెట్ ధర కూడా బాగుంటుందన్నారు. రైతులు ముందుకు వస్తే మరిన్ని మినీ ఫిష్ ఔట్ లెట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దీని ద్వారా మంచి లబ్ధి పొందవచ్చన్నారు. మత్స్యకారులు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఆరు నైపుణ్యం శిక్షణ కేంద్రాలు ఉండగా నరసాపురం మండలం పీఎం లంకలో ఆక్వా రంగానికి సంబంధించిన కోర్సులు కూడా ఉన్నాయని ఆమె తెలిపారు. ఇక్కడ అత్యాధునిక పద్ధతుల్లో మత్స్య సంపదను పొందేందుకు సంబంధించిన కోర్సులను కూడా ఇస్తారని ఆమె అన్నారు. మత్స్యకారులు తమ ఆరోగ్యంపై, విద్యపై ఎక్కువ దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతగానో ఉందని ఆమె అన్నారు. మత్స్యకారులు తమ పిల్లలను బాగా చదివించుకోవాలని, బాల్యవివాహాలు చేయవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రాణం పై బెరుకు లేకుండా, తెగింపుతో వేటకు వెళ్లే మత్స్యకారుల కుటుంబంలో ఉన్న పిల్లలను చదివిస్తే వారు మంచి ఉన్నత స్థానాలకు చేరుకుంటారని ఆమె అన్నారు. మీ ప్రాంతాలకు చెందిన రేవు ముత్యాలరాజు, పూజ ఐఏఎస్‌లను స్ఫూర్తిగా తీసుకొని తమ పిల్లలను చదివించాలన్నారు.మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు అంద్రాజు చల్లారావు మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాల సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు అందరికీ అందిస్తున్నారన్నారు. కులం, మతం, ప్రాంతం చూడకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఆయా పథకాలను సద్వినియోగం చేసుకుని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. జిల్లాలో 19 కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన ఏకైక తీర ప్రాంతం బియ్యపుతిప్ప నుండి ముళ్ళపర్రు అని, గత ప్రభుత్వంలో కేవలం 274 మత్స్య కుటుంబంతో రిజిస్టర్ కాబడి ఉన్నాయని, ఈ ప్రభుత్వంలో సుమారు 15 వందల కుటుంబాలు రిజిస్టర్ కాబడ్డాయని అన్నారు. సాంప్రదాయ మత్స్యకారులను కూడా గుర్తించి వారికి మత్స్యకార భరోసా 30,000 ఇవ్వాలని తీర్మానం చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. మత్స్యకారులు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను చక్కగా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

ఎంబీసీ చైర్మన్ పెంద్ర వీరన్న మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కులమతాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాలకు సమాన న్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు.ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల లబ్ధిదారులకు 60 శాతం, సాధారణ సామాజిక వర్గానికి చెందిన వారికి 40 శాతం సబ్సిడీతో వాహనాలను అందించడం జరుగుతుందని, ఈ సందర్భంగా సాధారణ సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు రూ.20 లక్షలు విలువ కలిగిన మినీ ఫిష్ కంటైనర్ వాహనాలను జిల్లాకలెక్టర్‌చేతులమీదుగాఈరోజు అందజేయడం జరిగింది. అనంతరం చిన్న తరహా చేపల మార్కెట్ నిర్వహిస్తున్న లబ్ధిదారులకు మెమొంటోలనుఅందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్ వి ఎస్ ప్రసాద్, జడ్పిటిసి తిరుమాని బాపూజీ, జిల్లా మత్స్యకార సంఘం ఉపాధ్యక్షులు నాగిడి భానుమూర్తి, కాసవరపు శ్రీనివాసు, జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ లు కొప్పనాతి నరసింహస్వామి, తిరుమాని సీతామహాలక్ష్మి, మైల వెంకట సుబ్బారావు, వాతాడి పుష్ప, పిఏసిఎస్ అధ్యక్షులు బర్రె సీతారామరాజు పేరుపాలెం, ఒడుగు సత్యనారాయణ పీఎం లంక, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ తిరుమాని కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

పోలసానిపల్లి శివాలయంలో హుండీ చోరీ

భీమడోలు,మేజర్‌న్యూస్ : భీమడోలు మండలంలోని పొలసానిపల్లి గ్రామంలో అతి పురాతన దేవాలయం శ్రీపార్వతీసమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి దొంగలు పడ్డారు. హుండీ తలుపులు బద్దలు కొట్టి గత పది నెలల కాలంగా హుండీలో ఉన్న ఆదాయాన్ని దోచుకున్నారు.ఆలయంలో అమర్చిన సీసీ కెమెరాలు ఆధారంగా ఇద్దరు వ్యక్తులు దీనిలో పాల్గొన్నట్లు గుర్తించారు. హుండీ చోరీ విషయాన్ని అర్చకులు భాస్కర్ ఆలయ ఈవో రాధా దృష్టికి తెచ్చారు. భీమడోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎస్సై చావా సురేష్ తన సిబ్బందితో అక్కడికి చేరుకుని చోరీ జరిగిన తీరుతెన్నులను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విజయనగరం జిల్లాలో పర్యటించిన జనసేన నాయకర్

నర్సాపురం,మేజర్‌న్యూస్ :ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ బొమ్మిడి నాయకర్ విజయనగరం జిల్లా మత్స్యకార గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. అక్కడి మత్స్యకారులకు మత్స్యదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారి సమస్యలు అడిగితెలుసుకుని జనసేన పార్టీ తరపున భరోసా ఇచ్చారు.అనంతరంకేక్‌కట్‌చేసిసంబరాలుజరిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పాలవలస యశశ్వి విజయనగరం జిల్లా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో ఫిష్ ఆంధ్ర అవుట్ లెట్ ప్రారంభం

జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు,కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌లతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి ఆళ్ళనాని... చేపల వినియోగం పెంచేలా ఫిష్ ఆంధ్ర అవుట్ లేట్లు

ఏలూరు, మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయం మెయిన్ గేట్ వద్ద రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్ర అవుట్ లేట్‌ను జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు,కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ లతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి ,ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని).ఈ సందర్భంగా మాజీ ఉపముఖ్యమంత్రి ,ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని) మాట్లాడుతు చేపల వినియోగాన్ని ఆహార అలవాట్లలో ప్రోత్సహించి, మత్స్య ఉత్పత్తుల్లో ఎక్కువ భాగాన్ని స్థానిక వినియోగంగా పెంచే విధంగా ఫిష్‌ఆంధ్ర అవుట్ లెట్‌లను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నామన్నారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మత్స్యకార భరోసా, డీజిల్ సబ్సిడీ వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నరన్నారు. ప్రాణాలు తెగించి సేకరించిన మత్స్య సంపదను మార్కెటింగ్ చేసుకునేందుకు మత్స్యకారులు ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమం కింద ఇప్పటికే కొన్ని వందల అవుట్ లేట్ల ఏర్పటుయన్నరు. వీటి ఏర్పాటుకు ప్రభుత్వం 60 శాతం సబ్సిడీ కల్పిస్తున్నదని మిగిలిన 40 శాతం లో 10% లబ్ధిదారుని వాటా కాగా మిగిలినది బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నదన్నారు. ఏలూరు నడిబొడ్డులో 20 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన ఫిష్ ఆంధ్రా లేఔట్ లబ్ధిదారులైన మహిళలకు ఇది ఆర్థిక భరోసానందిస్తుందన్నారు. ఏలూరు జిల్లాలో సుమారు 137 మినీ ఫిష్ రిటైల్ అవుట్లెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇందుకోసం 86 లక్షలు రూపాయలు సబ్సిడీ కింద విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలో వ్యవసాయ రంగం తర్వాత ఆక్వా రంగంపై ఎంతో మంది ఆధారపడి ఉన్నారన్నారు. వ్యవసాయ రంగానికి పండుగ వాతావరణం తీసుకువచ్చి రైతులను ప్రోత్సహించేందుకు రైతు భరోసా వంటి ఎన్నో వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మత్స్య రంగాన్ని కూడా ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. ఏలూరులో మంచి సెంటర్లో ఆంధ్ర ఫిష్ లేఅవుట్ ఏర్పాటుకు మహిళలను ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ను ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు మాట్లాడుతూ, ఆహార అలవాట్లలో చేపల వినియోగాన్ని పెంచే విధంగా, రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న మత్స్య సంపదలో మన రాష్ట్ర తలసరి వినియోగం 8 కేజీల నుంచి 25 కేజీల వరకు పెంచాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ఫిష్ ఆంధ్ర పథకం ద్వారా ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం, రాష్ట్ర ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర-ఫిట్ ఆంధ్ర పేరుతో ఫిష్ విక్రయ కేంద్రాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఫిష్ ఆంధ్ర విక్రయ కేంద్రాల ద్వారా అన్నివర్గాల ప్రజలకు చేపలు అందుబాటులోకి తీసుకురావడానికి మినీఫిష్ ఆంధ్ర షాపులు, 10 లక్షల యూనిట్ ఖరీదు గల ఫిష్ కియోస్కులు, డెలీషియన్, ఫిష్ ఆంధ్ర సూపర్ పేరుతో రెస్టారెంట్లను ఏర్పాటు చేస్తున్నారన్నారు. అన్ని సదుపాయాలతో మత్స్య విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పశ్చిమ బెంగాల్‌లో చేపలను వెజిటేరియన్‌గానే భావిస్తారని, మాంసం గుడ్లు లాగే ఎన్నో రకాల పోషక విలువలు కలిగిన చేపలను ఆహారంగా ప్రతి ఒక్కరు తీసుకోవచ్చునన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ మత్స్య శాఖ ద్వారా జిల్లాలో 137 మినీ ఫిష్ రిటైల్ అవుట్ లెట్లతో పాటు పలు మత్స్య సంబంధిత కార్యక్రమాల అమలకు రూ.3.28 కోట్ల సబ్సిడీని విడుదల చేయడం జరిగిందన్నారు. గత మూడు సంవత్సరాల్లో రూ.826 లక్షల రూపాయలతో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా మత్స్యకారులకు యువతకు ఉపాధి కల్పన కోసం ఎస్సీ ఎస్టీలకు 60 శాతం బీసీలకు 40 శాతం సబ్సిడీతో పది పథకాలు మంజూరు చేయడమైనదన్నారు. ఏలూరు జిల్లాలోని కలిదిండి మండలంలో కోటి రూపాయలు వ్యయంతో ఆక్వా హబ్ ఏర్పాటు చేయబడుతుందన్నారు . ఈ హబ్ నుండి మినీ ఫిష్ రిటైల్ అవుట్లెట్లకు నాణ్యమైన చేపలు రొయ్యలు విలువ ఆధారిత ఉత్పత్తులు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూక పెయ్యి సుధీర్ బాబు, మత్స్య శాఖ ఇన్చార్జ్ జాయింట్ డైరెక్టర్ జీవివి సత్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ రాజ్ కుమార్ ,బి నర్సయ్య ,ఎఫ్ డీ వో దివ్య, పలువురు కార్పొరేటర్లు, స్థానిక నాయకులు మంచెం మైబాబు, బొద్దనిశ్రీనివాస్,ఘంటాప్రసాదరావు,తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం..

ప్రభుత్వ విప్ ముదునూరి

నరసాపురం,మేజర్‌న్యూస్ :జగన్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పురపాలక సంఘం పరిధిలో స్కావెంజర్ కాలనీ 14,వసచివాలయంవద్ద మంగళవారం 28,29, వార్డులకు సంబంధించి జరిగిన వైఎపి నీడ్స్ జగన్ కార్యక్రమమును నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు ద్వారా అందించిన వివరాల బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూగత నాలుగున్నర సంవత్సరాల కాలంలో జరిగిన ప్రగతిని వివరాలను బోర్డు ఏర్పాటు చేసి తెలియజేస్తున్నాం అన్నారు. ఇప్పటివరకు రెండు వార్డులకి సంబంధించి రూ:27,కోట్ల 68,లక్షలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేసిన మేలు గత ప్రభుత్వాలలోపాలకులు చేసిన మోసాలను బేరీజు చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియని వారికి వివరించాలని ఆయన చెప్పారు. గత ప్రభుత్వాల కన్నా భిన్నంగా మార్పు తీసుకు వచ్చామని ఆయన అన్నారు. చేసిన పనులు ధైర్యంగా ప్రజల ముందుకు వచ్చి చెప్ప గలుగు తున్నామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో మీ కుటుంబంలో మేలు జరిగింది అంటే మీరు సాక్షులుగా నిలబడండి అని ఆయన అన్నారు.ప్రతిపక్షాలుచేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఆ ర్థిక పరిస్థితులు అన్నీ పరిపూర్ణం కావాలంటే మరల ఈ ప్రభుత్వానికి జగనే ముఖ్యమంత్రి కావాలని సైనికుల ఉండి మీరే జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు.అనంతరం 28వ వార్డు చెందిన భూపతి విజయలక్ష్మి ప్రమాదవశాత్తు మరణించిన కారణంగా రూ:5, లక్షల వైయస్సార్ ప్రమాద బీమా చెక్కును నామిని భూపతి మార్తమ్మ కు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ సిర్ర కాంతమ్మ, వైకేఎస్, షేక్ బుల్ మస్తాన్, భూసారపు జయప్రకాష్, గోరు సత్తిబాబు, మార్కండేయులు, కోటిపల్లి దొరయ్య, ఎలీషా, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి ఆత్మహత్య

పెదవేగి,మేజర్‌న్యూస్:భీమడోలు శివారు అర్ధావారిగూడేనికి చెందిన దోని కమలేశ్, పెదవేగిలోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో పదో తరగ చదువుతున్నాడు. అతని తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు(తంబి) రూతు మనస్పర్థల కారణంగా ఏడేళ్ళ కిందట పెద్దల సమక్షంలో విడిపో మాతు చిన్న కుమారుని తీసుకుని చింతలపూడిలో నివాసం ఉంటోంది. పెద్ద కుమారుడు కమలేష్ తండ్రి దగ్గర ఉంటూ పెదవేగి గురుకుల విద్యాలయంలో చదువుకుంటున్నాడు. పదో తరగతి చదువుతున్న కమలేష్ (15) సోమవారం రాత్రి వసతి గృహం పక్కనే ఆవరణలో ఉన్న చెట్టుకి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గుర్తించిన తోటి విద్యార్థుల సమాచారంతో సిబ్బంది సోమవారం అర్ధరాత్రి ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అతను అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పెదవేగి తహసీల్దారు నాగరాజు సమక్షంలో ఎస్ఐ ఎం లక్ష్మణ్ శవపంచనామా నిర్వహించారు శవవరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. గురుకుల విద్యార్థి మృ తీపై స్పందించిన దళిత సంఘాల నాయకులు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో ఉన్న కమలేశ్ మృతదేహాన్ని సందర్శించారు. అలాగే గురుకుల విద్యాలయలలో పరిస్థితులను పరిశీలించారు. కాగా విద్యార్థి మృతికి సంబందించి భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. గత జూలై నెలలో సెలవులకు ఇంటివెళ్ళి తిరగ వచ్చేటప్పుడు మద్యం సీసా తీసుకొచ్చాడని. అది తెలిసిన ప్రిన్సిపాల్, తండ్రిని పిలిపించి, అతని సమక్షంలో మందలించారు. ఇది ఒక కారణంగా కొందరు చెన్నబడగా, కమలేశకు ఏడేళ్ళ వయస్సులోనే తల్లిదండ్రులు విడిపోయారు. అప్పటినుంచి తల్లి ప్రేమకు నోచుకోని ఈ విద్యార్థి గత కొంతకాలంగా తనలో తానే మధనపడుతూ న్నాడని, ఇప్పుడిప్పుడే లోకజ్ఞానం అలపడుతున్న అతను తల్లిలేని జీవితంపై విరక్తితో ఇలా చేసుకుని ఉం డావచని కొంతమంది పేర్కొంటున్నారు. ఏలూరు ఆర్టీవో ఎన్ఎస్సేబాజావలి, జిల్లా విద్యాశాబాధికారి శ్యామసుందర్, గురుకుల విద్యాలయాల కన్వీనర్ నోములు నంజీవరావు కమలేశ్ మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం

విద్యాలయంలో విద్యార్థులనుంచి వివరాలు అడిగి తెలుసుమన్నారు. విద్యాలయంలో విద్యార్థులను విచారించనున్న ఈ విచారణలో పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో పరీక్షల్లో ఉత్తీర్ణత సాదించలేనని, మృతుడు కమలేశ్ కొంత మానసిక ఆందోళనకు గురయెవాడని తోటి విద్యార్థులు తెలిపారు.

విద్యార్థి మృతిపై అన్ని కోణాల్లోనూ విచారణ చేస్తున్నామని పరీక్షల ఒత్తిడి కాకుండా మరేదైన కారణంతో లై స్మృతి జరిగి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు . ఇన్నటివరకు రించి అధారంగా వరకు ప్రాథమ్నిర ను అందిస్తాను. శవప రీక్ష తరువాతే పూర్తి స్థాయిలో వివరాలు తెలుస్తాయని మల్లేష్ కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని అర్జీవో తెలిపారు.

27 నుండి నర్సాపురంలో కుల గణన సర్వే

- కమిషనర్ డాక్టర్ కేవెంకటేశ్వరరావు

నర్సాపురం, మేజర్ న్యూస్ :ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులు ప్రకారము పట్టణ పరిధిలో ఈ నెల 27వ తేదీ నుండి డిసెంబర్ 3వరకు కులగణన సర్వే చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం కమిషనర్ చాంబర్లో నోడల్ ఆఫీసర్లు,సచివాలయ సిబ్బందితో సమావేశమయ్యారు.ఈ సమావేశములో కులగణనకి సంబంధించి క్షేత్ర స్థాయిలో వాస్తవముగా సామజిక స్థితిగతులు ఏమేరకు ఉన్నాయో తెలుసుకొని రికార్డులు తయారు చేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సర్వే పారదర్శకంగా జరిగేలాగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశములో తహశిల్దార్ ఎస్ఎం ఫాజిల్, ఎమ్.పి.డి.ఓ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మత్యకారుల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం కృషి.. ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయిగూడెం, మేజర్న్యూస్:మత్యకారులకు ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుట్టాయిగూడెం గ్రామంలో ఫిష్ ఆంధ్రని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తెల్లం బాలరాజు మాట్లాడుతూ మత్యకారులు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన తెలియజేశారు. మత్యకారులకు మరింత ఆదాయం పెంచేందుకు వారికి ఉపాధి కల్పంచేందుకు ప్రభుత్వం రాష్ట్రంలో షాపులు ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ కరాటం పణింద్ర,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బుట్టాయగూడెం మండలం కో కన్వినర్ సోదెం సుధాకర్ పార్టీ నాయకులు తెల్లం దేవరాజు, ఎంపీటీసీలు తెల్లం రమణ,నక్కా శివాజీ, అనుపోజు మురళి, సచివాలయం కన్వీనర్ త్రిమూర్తులు, సర్పంచులు మడకంరామలక్ష్మి వైయస్సార్సీపి నాయకులు బాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు కావాలి

శ్రీ వాసవి విద్యార్థులకు ఆర్డీవో చెన్నయ్య సూచన

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని గ్రామాలు మరియు పట్టణాలలో ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న సిస్టమాటిక్ ఎలక్టోరల్ ఎన్యుమరేషన్ ప్రోగ్రాం (స్వీప్) స్థానిక శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ చెన్నయ్య విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ళలో ఎన్నికల ప్రక్రియ జరిగిన తీరును ప్రస్తుతం జరుగుతున్న తీరులో కలిగిన మార్పులను తెలియ జేశారు. ఆనాడు అనేక మంది స్వాతంత్ర్య సమర యోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ఫలితంగా మనకు స్వరాజ్యం వచ్చిందని అయితే కాల క్రమేణా ఆనాటి పరిస్థితులకు ఇప్పటి పరిస్థితులకు ఎంతో తేడా వచ్చిందన్నారు. ప్రపంచంలోనే మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అని దానికి కారణం మన రాజ్యాంగం అందరికీ కల్పించిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యలని తెలియ జేస్తూ అలాంటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యమైనది ఓటు హక్కు అని తెలుసుకోవాలన్నారు. అటువంటి ఓటును సాధించడంలో నిర్లక్ష్యం వహించకుండా రాబోయే 2024 జనవరి ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క విద్యార్థి

ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు నమోదు కోసం మీరు ఆన్లైన్లో కానీ లేదా స్వయంగా మీకు దగ్గరలోని బూత్ లెవెల్ అధికారిని కానీ సంప్రదించవచ్చునని తెలిపారు. భావి భారత పౌరులుగా భవిష్యత్తును నిర్ణయించేది మీలాంటి యువకులేనని అందుకే విద్యార్థులు ఈ ప్రక్రియలో భాగం కావాలని కోరారు. తాడేపల్లిగూడెం మండల స్వీప్ ప్రోగ్రాం నోడల్ అధికారి మరియు మండల అభివృద్ధి అధికారి విశ్వనాధం, ఎలక్షన్స్ విభాగండిప్యూటీ తాసీల్దార్ ప్రసాద్, కళాశాల పాలక వర్గ కార్యదర్శి సుబ్బారావు, ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో స్థానిక వీఆర్వో పోతురాజు, పలువురు బూత్ లెవెల్ ఆఫీసర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ముద్దు సెల్ ఫోన్లు వద్దు

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: మండలంలోని పంగిడిగూడెం హైస్కూల్లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సభకు సురేష్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని ప్రతి విద్యార్థి పుస్తక పఠనంతో విజ్ఞాను పెంచుకోవాలని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. పాఠశాలలో నిర్వహించిన గ్రంథాలయ పుస్తక ప్రదర్శన అందర్నీ ఆకట్టింది విద్యార్థులు సామూహిక పుస్తక పఠనం చేశారు. గ్రంథాలయ నిర్వాహకులైన తెలుగు ఉపాధ్యాయులు మద్దాల పెద్దిరాజు, రమేష్ ఈ కార్యక్రమం నిర్వహించారు. "గ్రంథాలయం ముద్దు" "సెల్ ఫోన్లు వద్దు" "డ్రగ్స్ రహిత సమాజం"- "విద్యార్థుల పాత్ర" పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కవి సమ్మేళనంలో ఏపుగుంట వాసుల ప్రతిభ

విజయవాడ/ టి.నర్సాపురం. మేజర్ న్యూస్:మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం, విజయవాడ.లోని శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో 125వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం కత్తిమండ ప్రతాప్ అధ్యక్షతన, రాష్ట్ర కార్యదర్శి డా.పి.పార్థసారథి,మానుకొండ చిన్నయ్యఇతర కార్యకర్తల ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ,రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్ పర్సన్ పిల్లంగోళ్ళ శ్రీ లక్ష్మీ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ, కవి సమ్మేళనము ఎంతో అబ్బుర పరిచ్చిందనిఅన్నారు. ఈ కార్యక్రమములో పాలొగొన్న కవులను శ్రీలక్ష్మి అభినందించారు.ఈ కార్యక్రమ నికి, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, రాష్ట్ర అధికార భాషా సంఘం చైర్మన్ పి. విజయబాబు , ఆంధ్రప్రదేశ్ మీడియా కమిషన్ కార్యదర్శి యం. బాలగంగాధర్ తిలక్, ప్రముఖ శ్రీనాద మహాకవి వంశీయులు డా. కావూరి శ్రీనివాస్ శర్మ , కర్ణాటక రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోసుల ప్రభాశాస్త్రి , నల్లా విజయలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. నల్లా సత్య కృష్ణ కిరణ్ ప్రసాద్ , ఫిలంత్రోపిక్ సొసైటీ అధ్యక్షులు డా.అద్దంకి రాజా, అతిథులుగా హాజరు హాజరై కవి సమ్మేళనం తిలకించారు . వారి సమక్షంలో యువ కవితా విభాగంలో ఏలూరు జిల్లా, టీ నర్సాపురం మండలం, ఏపుగుంట గ్రామానికి చెందిన షేక్. పెంటుసాహెబ్, హైఫున్నీసాబేగం ల సంతానం కుమారుడు షేక్. అమీర్ బాషా వలి, కుమార్తె షేక్. ఫాతిమ లను కవితల ద్వారా తమ ప్రతిభను కనబరిచినందున, శ్రీశ్రీ కళావేదికలో పాల్గొని కవితాగానం చేసి తెలుగు భాష, సంస్కృతి-సంప్రదాయాల అభివృద్ధికి సాహిత్యం ద్వారా కృషి చేస్తున్నందుకు అభినందిస్తూ జ్ఞాపిక, శాలువ, ప్రశంసాపత్రంతో సత్కరించడం జరిగింది.

కరోనా సమయంలో బొలిశెట్టి శ్రీనివాస్ సేవలు వెలలేనివి

బిళ్ళగుంట గ్రామంలో జనసేన పల్లెపోరు

పెంటపాడు,మేజర్న్యూస్: తాడేపల్లిగూడెం నియోజక వర్గం పెంటపాడు మండలం బిళ్ళగుంట గ్రామంలో ఘనంగా పల్లెపోరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాస్ తనయులు రాజేష్ మాట్లాడుతూ 2019 శ్రీనివాస్ ని గెలిపించు లేకపోవడం మన దురదృష్టం అని,కరోనా వచ్చిన సమయంలో ప్రతి ఇంటికి నిత్యవసర సరుకులు, కూరగాయలు పంచి పెట్టడం అంతేకాకుండా బిళ్ళగుంట గ్రామంలో 10 లక్షలతో స్కూల్ నిర్మాణం ఏర్పాటు చేయడం అలాగే రమేష్ అనే యువకుడికి 50వేల రూపాయలతో కాలు ఆపరేషన్ చేయడం, మొన్న వచ్చిన వర్షాల్లో ఇల్లు కోల్పోయిన వారికి తక్షణ సాయం కింద 50,000 ఇచ్చి ఆ ఇల్లును పునర్మించడం ఇలా చాలా సేవా కార్యక్రమాలు చేశారనివివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ని బొలిశెట్టి శ్రీనివాస్ కి ఓటు వేసి గెలిపించవలసిందిగా బిళ్ళగుంట గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లా బాబి, ఉబయ గోదావరి జిల్లా అధ్యక్షురాలు కసిరెడ్డి మధులత, దర్శపర్రు సర్పంచ్ కోల శేషవేణి మార్కండేయులు మండల అధ్యక్షురాలు పెనుబోతుల సామలమ్మ స్థానిక నాయకులు గొన్నూరి శ్రీనివాస్, మోర్చ రాజేష్,కలింగి చిన్న, కళింగి వెంకన్న, మోర్చ శేకర్ గన్నూరి రమేష్ తదితరులు తాడేపల్లిగూడెం నుంచి జనసేన నాయకులు వీర మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడితే కఠిన చర్యలు

పెనుగొండ, మేజర్ న్యూస్:**స్థానిక ఎస్వికెపి అండ్** డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల డిసిప్లిన్ అండ్ యాంటిరాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రమశిక్షణ, యాంటీ రాగింగ్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు అధ్యక్షతన జరిగింది .ఈ కార్యక్రమంలో శ్రీ అప్పారావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ర్యాగింగ్, అల్లరితో కూడిన కార్యకలాపాలలో పాల్గొనకుండా కళాశాల యాజమాన్యం కల్పించిన సౌకర్యాలన్నీ సద్వినియోగంచేసుకుని మంచి భవిష్యత్తు అవకాశాలు అందుకోవాలని కోరారు. అనంతరం పెనుగొండ సబ్ ఇన్స్పెక్టర్ డివిఎన్ రమేష్ మాట్లాడుతూవిద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ర్యాగింగ్ ,ఈవ్‌టీజింగ్,అసభ్యకర ప్రవర్తన, ఎదుటివ్యక్తిని మానసికంగా గాయపరచడం లాంటివి పాల్పడకుండా బాగాచదువుకుని క్రమశిక్షణతో మంచి భవిష్యత్తు పొంది తల్లి తండ్రులకు, కళాశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం జి.ఎన్.వి. నాగేశ్వర రావు సర్కిలిన్స్పెక్టర్ పెనుగొండ కళాశాల విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణ అలవాటు చేసుకునిఅసభ్యకర ప్రవర్తనకు దూరంగా ఉండాలని,దురలవాట్లువల్ల భవిష్యత్తు కోల్పోతారని , దానివల్ల తల్లితండ్రులు ఆశలు నిరాశపరుస్తారని కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిసిప్లైన్ అండ్ యాంటీ ర్యాగింగ్ కన్వీనర్, ఇంగ్లీష్ విభాగాధపతి శశికుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు తల్లితండ్రులు,చదువు చెప్పిన గురువు మాటవిని క్రమశిక్షణతో కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు.ఈ సమావేశంలో ఆఫీస్ సూపరింటెండెంట్ సంకురాత్రి సూర్యనారాయణ, యాంటీ ర్యాగింగ్ కమిటీ మెంబర్స్ తాడి రమేష్, ఎం.మురళీకృష్ణ, కే.సతీష్ ,బి.బాపిరెడ్డి, కె. సురేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.దివాకర్,ఆర్.ఎన్ శ్రీనివాస్, పీ.మీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్రలో ఫిష్ ఆంధ్ర డైలీ యూనిట్ ప్రారంభం

పెనుమంట్ర మేజర్న్యూస్ : ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా లంక వెంకటలక్ష్మి పుల్లారావు పది లక్షలతో నిర్మించిన ఫిష్ ఆంధ్ర డైలీ యూనిట్‌ను ఎంపీపీ కర్రి వాసిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకటరమణ, పెనుమంట్ర సర్పంచ్ తాడిపత్రి ప్రియాంక ప్రారంభించారు, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద మంజూరు చేయబడింది అని అన్నారు, దీని ముఖ్య ఉద్దేశం సముద్రంలో చేపలను రిజర్వాయర్లో చేపలను కాలువలో చేపలను మచ్చ సంపద సేకరించి గ్రామ స్థాయిలో ప్రజలకు అందుబాటులో విక్రయించుకునేలా ఫిష్ ఆంధ్ర పేరుతో అనేక చోట్ల ఏర్పాటు చేసున్నరు అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాల న్నారు, ఈ సందర్భంగా ఫిష్ అవుట్ లెట్ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది అని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి వీరవాసరం, మత్స్యశాఖ సహసంచాలకులు ఇన్చార్జి భీమవరం జి. శ్రీనివాసరావు తెలియజేయసారు, ఈ కార్యక్రమంలో తేతలి సుధీర్ రెడ్డి, పెనుమంట్ర ఉపసర్పంచ్ భూపతి రాజు శ్రీనివాసరాజు,సొసైటీ అధ్యక్షులు చిన్న, ఎంపీటీసీ మంగాదేవి కార్యదర్శి వెంకటేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చిన్న వెంకన్నను దర్శించుకున్న న్యూఢిల్లీ జాయింట్ సెక్రెటరీ ఉమా

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: రాష్ట్ర దేవాలయాల్లో ప్రముఖ దేవాలయమైన ద్వారకా దీశుని ఆలయానికి మంగళవారం ఉదయం న్యూఢిల్లీ జాయింట్ సెక్రెటరీ నండూరి ఉమా ఆలయానికి విచ్చేశారు. ఆలయ అర్చకులు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికగా ఆమె స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని సమర్పించారు.ఆలయ సూపర్డెంట్ రమణ రాజు స్వామి వారి జ్ఞాపకను ప్రసాదాలను అందించారు.

ప్రతి ఒక్కరూ సొంతిల్లు కలిగి ఉండాలి

రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం,మేజర్న్యూస్:సమాజంలో ప్రతి ఒక్కరు సొంతిల్లు కలిగి ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం బేతపూడి గ్రామానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు మంగళవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఇంటి స్థలాల పట్టాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలను కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా ఇంటి నిర్మాణానికి లక్షా 80 వేల రూపాయల నిధులను ఉచితంగా ఇవ్వడంతో పాటుగా బ్యాంకులనుండి కూడా 35 వేల వరకు రుణాలను ఇప్పించడం జరుగుతుందని అన్నారు. అర్హులకు ఎప్పటికప్పుడు సంక్షేమ పథకాలను నిర్ణీత కాలంలో అందించే విధంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుకోవడానికి లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేదని వలంటీర్లే మీ ఇంటికి స్వయంగా వచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తారని అన్నారు. భీమవరం నియోజకవర్గంలో సుమారుగా 12 వేల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. తొలివిడతగా ఎక్కువ శాతం మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేసుకుంటున్నారని అన్నారు. స్థలం పొందిన లబ్ధిదారులు త్వరితగతిన గృహ నిర్మాణాలు చేసుకుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, తాను ఎంతో సంతోషపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వై రవికుమార్, పార్టీ నాయకులు కడియం వెంకటేశ్వరరావు, కొట్టి కుటుంబరావు, బుంగ ప్రహ్లాదుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఈ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి కావాలి.. వైసీపీ నేతలు

నర్సాపురం రూరల్, మేజర్న్యూస్ : జగనన్న ఈ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతో ఉన్నదని వైఎస్ఆర్ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని కేబే తపూడిలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు జరగాలన్న, రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత భవిష్యత్తు బాగుండాలన్న మళ్లీ వైసీపీపార్టీ అధికారంలోకి రావాలని వారన్నారు.ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ, గమి డి.మధుబాబు, మైలా బత్తుల శ్రీను,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చదువంటే మాకు ఇష్టం

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: 56వ, జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశాన్ని గ్రంథాలయాధికారిని గుర్రం బంగారు పాప ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత మరియు మండల ఉప MPP ఓగిరాల చంద్ర (సుచిత్ర) హాజరై వారం రోజులు పాటు నిర్వహించిన ఈ వారోత్సవాలలో స్థానిక పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని చదువంటేమాకిష్టం అంటూ పుస్తకపఠనము వివిధ అంశాలలో నిర్వహించిన పలు పోటీలలో ప్రతిభ పాటవాలు ప్రదర్శించిన విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం నిర్వాహకురాలు అతిథులకు మరియు చీఫ్ గెస్ట్ గా విచ్చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథాలయాధికారి(తెలంగాణ)గుర్రం నాగరాజు శాలువా తో సన్మానించి వారోత్సవాలు విజయవంతం చేసినందుకు మండల ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఆయా స్కూల్స్ మాస్టర్లకు, పాఠకులకు,మరియు పాత్రికేయులకు ధన్యవాదములు తెలియచేసి, వారోత్సవాలు ముగిశాయని తెలియచేయడం జరిగింది.

ఈ కార్యక్రమములో డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల గ్రంథాలయాధికారిని సిహెచ్ వెరోనికా ఎస్‌విడిఓ స్కూల్ హెచ్ఎం శేషుకుమార్,టీచర్స్ కాంతారావు, శిరీష,బట్టు మణి, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు హర్షణీయం

పెదవేగి,మేజర్న్యూస్:సేవా కార్యక్రమాలు చేయడం హర్షణీయమని పెదవేగి ఎంపీపీ రమ్య అన్నారు. వైప్లాన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్(పీల్) సంస్థ ఆర్థికసాయం రూ.10 లక్షల వ్యయంతో పెదవేగి ప్రాదమిక ఆరోగ్యకేంద్రం(పీహెచ్సీ)లో నిర్మించిన రోగుల విశ్రాంతి మందిరాన్ని ఫిల్ సంస్థ జనరల్ మేనేజర్ ఎస్ఏ ఖాన్, హెడ్ దివాకర్తో కలిసి ఎంపీపీ రమ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రమ్య మాట్లాడుతూ పీహెచ్సీకి వచ్చే రోగులు ఉండడానికి ఇప్పటివరకు ఇబ్బందులు పడేవారన్నారు. వర్షాకాలం మరింతగా ఇబ్బంది పడేవారని, విశ్రాంతి మందిరం నిర్మాణంతో రోగులతోపాటు ఆస్పత్రి సిబ్బందికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆమె తెలిపారు. మందిరం నిర్మాణానికి ఆర్థికసాయం అందించిన ఫిల్ సంస్థ ప్రతినిధులను ఆమె అభినందించారు. పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ మాదవి, సీహెచ్పి డి.రోజ్మేరీ, సిబ్బంది పాల్గొన్నారు.

'బొరగం' ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలు నోట్స్‌లు పంపిణీ

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: 'బొరగం'ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్స్‌లు పంపిణీ చేశారు. జీలుగుమిల్లి మండలం మడకం వారి గూడెం గ్రామంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మంగళవారం బొరగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా 150 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. కాగా తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశ్చిమ ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో ఇటీవల కాలంలో విద్యార్థులకు, గిరిజన నిరుద్యోగ యువతీ ,యువకులకు ,వాలీబాల్ కిట్లు, క్రికెట్ బ్యాట్లు, తదితర సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ బొరగం దుర్గాప్రసాద్ దొర ఒక ప్రకటన లో తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి,ప్రతి సహాయ సహకారాలు చేయడం తమ ధ్యేయం అని వివరించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు రాధా,ఎమ్ .ధర్మరాజు, పి.రమేష్, జి.మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమిత్వ రీసర్వేకి రైతులందరూ సహకరించాలి

ఆర్‌డిఓ శ్రీనివాసులురాజు

పాలకోడేరు,మేజర్న్యూస్: భూముల రీసర్వేకు అధికారులకు రైతులు సహకరించాలని భీమవరం ఆర్డీఓ శ్రీనివాసులరాజు విజ్ఞప్తి చేశారు.మంగళవారంనాడు విస్సాకోడేరు సచివాలయం 1లో మీ భూమి మా హామీ సమగ్ర రీసర్వే గ్రామ సభను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో శ్రీనివాసులురాజు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ళ క్రితం బ్రిటీషు వారి హయాంలో పాతిన సర్వే రాళ్ళు ఇప్పటికీ వున్నాయని అన్నారు.అప్పటికి ఇప్పటికి ఎన్నో మార్పులు వచ్చాయని అందువల్ల తేడాలు కూడా ఉన్నాయని వాటినన్నింటినీ సరి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం స్వమిత్వ పథకంలో భాగంగా డ్రోన్లు ద్వారా భూముల రీ సర్వే చేస్తున్నామని వివరించారు.1922లో బ్రిటిష్ ప్రభుత్వం వారు పొలాల్లో సర్వే చేసి రాళ్ళు పాతిపెట్టారు ఇప్పటికీ ఆ రాళ్ళు అలానే ఉన్నాయి అని అన్నారు 100 సంవత్సరాల తరువాత రాష్ట్ర ప్రభుత్వం మరలా రైతుల డాక్యుమెంట్లో భూమి ఎంతవరకూఉన్నదోగుర్తించిరైతులకు తెలియ పరచి రైతు సమక్షంలోనే సర్వే రాళ్ళు పాతించడం జరుగుతుందన్నారు .రైతులకు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం భూహక్కు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులంతారిసర్వేకి అధికారులకు అందుబాటులో ఉండిసహకరించాలిఅనిరైతులను కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ హుస్సేన్, విస్సాకోడరు గ్రామ సర్పంచ్ బోల్ల శ్రీనివాస్ ,ఆర్ఐ నాగభూషణం, విఆర్ఓలు , రైతులు పాల్గొన్నారు.

తపన ఫౌండేషన్ ద్వారా పలు గ్రామాలలో యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ

కైకలూరు, మేజర్ న్యూస్: క్రీడలలో గ్రామీణ యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తపన ఫౌండేషన్ ద్వారా కలిదిండి మండలంలోని పలు గ్రామాలలో వాలీబాల్ కిట్లు పంపిణీ చేయటం జరిగింది. కలిదిండి , ఎస్ఆర్పి అగ్రహారం చినతాడినాడ హరిజనవాడ, అమరావతి గ్రామాలలో వాలీబాల్ కిట్లను, అలాగే పెదలంక,సంతోష్ పురం గ్రామాలలోని యువకులకు క్రికెట్ కిట్లను తపన ఫౌండేషన్ ప్రతినిధి పంచకర్ల రఘు చేతుల మీదుగా అందజేశారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో 50 క్రికెట్ కిట్లు, 150 వాలీబాల్ కిట్లులను వివిధ టీములకు అందిస్తున్నామని, తపన ఫౌండేషన్ ద్వారా యువతకు అందిస్తున్న క్రికెట్, వాలీబాల్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి అని రఘు కోరారు. ఈ కార్యక్రమంలో అమరావతి గ్రామ సర్పంచ్ పెరుమాళ్ల భోగేశ్వరరావు, పొట్రు విజయకుమార్, పెరుమాళ్ళ వెంకటేశ్వరరావు, నక్క తిరుమలరావు, ద్రోణాద్రి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

23న క్షీర రామలింగేశ్వర స్వామికి సప్త నదీ జలాలతో అభిషేకం

పాలకొల్లు, మేజర్న్యూస్: పాలకొల్లులో క్షీర రామలింగేశ్వర స్వామికి, అయ్యప్ప స్వామికి ఈనెల 23వ తేదీ గురువారం సప్త నదీజలాలతో అభిషేకాలు నిర్వహించబడునని నిర్వాహకులు చెప్పారు. అయ్యప్ప ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయ్యప్ప స్వామి గురుస్వాములు బాబుల్ స్వామి, కెళ్ళక దుర్గా స్వామి, మద్దాల వాసు మాట్లాడారు. పాలకొల్లు సుబ్బారాయుడు గుడి సెంటర్ నుంచి 1116 కలశాలతో సప్తనదీజలాలతో ఊరేగింపుగా క్షీర రామలింగేశ్వర స్వామి ఆలయంకు చేరుకొని అక్కడ స్వామికి అభిషేకాలు అయ్యాక కెనాల్ రోడ్డు లోని అయ్యప్పస్వామి ఆలయంలో సప్తజలాలతో అభిషేకం జరుగుతుంది అని చెప్పారు. అనంతరం కలశాలను భక్తులకు వారి ఇళ్ళలో భద్రపర్చుకోవడానికి ఇస్తున్నట్లు చెప్పారు.

ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం, మేజర్ న్యూస్: భీమవరం నియోజకవర్గంలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటిని అందించేందుకు ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇందులో భాగంగానే లోసరి మెయిన్ కాలువ నుండి దేగాపురం, కొమరాడ, అనా కోడేరు గ్రామాల మంచినీటి చెరువులకు 69 లక్షల రూపాయలతో పంపింగ్ పైపులైను ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ లోసరి మెయిన్ కాలువ ద్వారా క్రింది గ్రామాలకు త్రాగునీరు సరఫరా అవుతున్న నేపథ్యంలో అనేక కలుషితాలు కలుస్తున్నాయని, అయితే గత పాలకులు ఈ సమస్యను పట్టించుకోలేదని అన్నారు. కాగా ఈ సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే 69 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసి 3 వేల మీటర్లతో పైపులైను ఏర్పాటు చేయడంతో పాటుగా పంప్ హౌస్, రెండు మోటార్లు, 5 ఎయిర్ వాల్వులు నిర్మించడం జరిగిందని అన్నారు. ఇకనుండి దేగాపురం, కొమరాడ, అనాకోడేరు గ్రామాలకు శాశ్వత ప్రాతిపదికన కలుషితం లేని సురక్షిత మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. భీమవరం నియోజవర్గంలో భీమవరం, వీరవాసరం మండలాలకు జల జీవన్ మిషన్ పథకంలోసుమారుగా 80 కోట్ల మేర నిధులను కేవలం సురక్షిత మంచినీటి కోసం ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే గ్రంధికి కృతజ్ఞతలు.. దీర్ఘ కాలిక సమస్యగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కు మూడు గ్రామాల ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామాలకు సురక్షిత మంచినీటిని అందించేందుకు కృషిచేసిన ఆయనను తమ గ్రామాల ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలోఏ ఎం సి చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీల జిల్లా సంఘం అధ్యక్షులు పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాంద్రేగుల నర్సింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తాసిల్దార్ వై రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ ధనానంద్, జెఇ కనకారావు, సర్పంచులు బూరాబత్తుల రామ్మూర్తి, రాట్నాల స్వామి, జుత్తిగ దుర్గాప్రసాద్, చిల్లే వెంకటేష్, రామాని శివాజీ వర్మ, నాగిడి నారాయణస్వామి, కేతా నాగబాబు, వీరవల్లి శ్రీనివాస్,అల్లూరి రవిరాజు, కోమటి రాంబాబు, కొట్టి కుటుంబరావు, నామన మహేష్, రాట్నాల సత్యనారాయణ, తిరుమల విజయరామ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల రిలే దీక్ష

భీమడోలు,మేజర్న్యూస్ : అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం భీమడోలు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపట్టిన ఒకరోజు నిరసన రిలే దీక్ష కార్యక్రమాలు జయప్రదమయ్యాయని ప్రాజెక్టు యూనియన్ నాయకులు బి రాజామణి తెలిపారు. కార్యక్రమానికి యూనియన్ నాయకులు బి స్వర్ణకుమారి ,సుజాత, ప్రేమాన్విత, చల్లా మణి ,నాయకత్వం వహించగా ప్రాజెక్టు పరిధిలోని భీమడోలు ,ఉంగుటూరు, నిడమర్రు మండలాలకు చెందిన 170 అంగన్వాడీ కేంద్రాల ప్రతినిధులు హాజరయ్యారన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఆర్.లింగరాజు ,నారాపల్లి రమణారావు ప్రసంగించారు. ప్రభుత్వం న్యాయ సమ్మతమైన అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ఈ విషయమై విఫలమైతే డిసెంబర్ 8వ తేదీ నుంచి అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్స్ యూనియన్ సమ్మె చేస్తుందని తెలిపారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. అనంతరం అంగన్వాడీలు సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.

పేదల బ్రతుకులు మారాలంటే మళ్ళీ జగనన్నే రావాలి

మండల కన్వీనర్ పల్లగాని

అగిరిపల్లి,మేజర్ న్యూస్: పేదల బ్రతుకులు మారాలంటే, వాలంటరీ వ్యవస్థ, గ్రామ సచివాలయ వ్యవస్థ, తదితర సంక్షేమ పథకాలు కావాలి అంటే మళ్ళీ వైయస్ జగనన్నే రావాలని వైసీపీ మండల కన్వీనర్ పల్లగాని నరసింహారావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని మండల పరిధి కనసనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసర్పంచ్ అమిరిశెట్టి రమణ సంజీవరావు, వైసీపీ సీనియర్ నాయకులు,జిల్లా వైసీపీ కార్యదర్శి మచ్చ హరిబాబు, ఎంపీపీ గొల్ల అనూష ఇస్సాకు, జడ్పీసీ సభ్యులు పిన్నిబోయిన వీరబాబు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లగాని మాట్లాడుతూ ప్రత్యక్ష, పరోక్ష నగదు బదిలీ ద్వారా లబ్ధిదారులకు 16కోట్ల 12లక్షల32వేల రూపాయల ప్రయోజనం చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలజె సి ఎస్ కన్వీనర్ నండూరు భాస్కర్ ప్రసాద్, ఈవోపీఆర్డి శేఖర్, పంచాయతీ కార్యదర్శి అంజలి, వైసీపీ సీనియర్ నాయకులు, సీతారాంపురం సర్పంచ్ అత్తి మురళి,ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది,గ్రామ వాలంటీర్స్,రెవెన్యూ సిబ్బంది, వాలంటీర్స్, గృహ సారథులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు సన్మానం

కైకలూరు,మేజర్న్యూస్: కలిదిండి మండలం చినతాడినాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మత్స్యకార దినోత్సవం ఘనంగా నిర్వహించి, మత్స్యకారులను ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మత్స్యకారులను చిన్నచూపు చూస్తుందని, మత్స్యకారులకు మత్స్యకార భరోసా తప్ప మరే ఇతర సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేదని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో మత్స్యకారులకు పెద్దపీట వేసి బీసీ.యస్సీ.మత్స్యకారులకు 75శాతం పైబడి రాయితీతో వలలు. బోట్లు బోలేరాలు మోటార్ సైకిళ్ళు. ఐస్ బాక్సులు అందించిన ఘనతదక్కిందని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మత్స్యకారులంతా మద్దతు ఇచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ని గెలిపించుకుందామని కోరారు. అగ్నికుల క్షత్రియ రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు సొర్రా అరవింద్ మాట్లాడుతూ, 50 సంవత్సరాలకే మత్స్యకార పెన్షన్ అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదని తెలిపారు. ఫిషరీష్ సొసైటీ అధ్యక్షులు సంఘాని గంగాధర్ రావు మాట్లాడుతూ 217 జీవోని వెంటనే రద్దుచేసి మత్స్యకారులు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ నంబూరి వెంకట్రామరాజు, మోకా వెంకటేశ్వరరావు, చేబ్రోలు శ్రీనివాస్, పరస మురళి. సింగిడిమిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలు

బహుమతులు అందజేసిన రామ్మోహన్ నాయుడు

నర్సాపురం,మేజర్న్యూస్ : కొవ్వలిఐస్టా ఆధ్వర్యం లో ఈనెల 15 నుండి జరిగిన జాతీయస్థాయి సీనియర్ టెన్నిస్ పోటీలు మంగళవారం ముగిసాయి. కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సాతెలంగాణ, మధ్య ప్రదేశ్, కేరళ తదితర రాష్ట్రాలకు చెందిన 250 మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. సుమారు నాలుగు లక్షల విలువ చేసే బహుమతులను కొవ్వలి ఫౌండేషన్ క్రీడాకారులకు అందజేసింది.

పలు రాష్ట్రాల నుండి రిటైర్డ్ ప్రిన్సిపాల్, రిటైర్డ్ ఏఎస్పీలు ఈ పోటీలలో పాల్గొనటం విశేషం. 45-55-65-75 సంవత్సరాల వయసుల వారు పోటీలలో పాల్గొన్నారు. వర్షం కారణంగా ఫైనల్ మ్యాచ్ జరగకపోవడంతో మొదటి బహుమతి 45 సంవత్సరాల విభాగంలో విజయనగరానికి చెందిన ఎంఎల్ఎం రాజు, కర్ణాటకకు చెందిన ఆర్ముగంలు దక్కించుకున్నారు. ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కానూరి బుజ్జి అధ్యక్షత వహించారు. సభలో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతిభగల క్రీడాకారులు నర్సాపురం రావటం ఎంతో సంతోషాన్ని కలిగించిం దన్నారు. కొవ్వలి ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ బుల్లి మస్తాన్,దవేజి తదితరులు పాల్గొన్నారు. 75 సంవత్సరాల విభాగములో బొలిశెట్టి నందకుమార్, ఏ ఎస్ ఎన్ రాజు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలుడు బాధితులకు శ్రీ రంగనాథరాజు పరామర్శ

ఆచంట, మేజర్ న్యూస్ : వల్లూరు తోట నిన్న రాత్రి 7గంటల సమయంలో గ్యాస్ సిలిండర్ పేలి అగ్ని దాడికి గురైన క్షతగాత్రులను మాజీ మంత్రి జిల్లా అధ్యక్షులు ఆచంట నియోజకవర్గ ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథరాజు పరామర్శించారు,సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులు వివరాలు అడిగి తెలుసుకుని బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు, పాలకొల్లు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న దివి రత్నంరాజు బాధితులను పరామర్శించారు. ప్రమాదంలో మొత్తం 5 మంది గాయపడగా అందులో దివి వెంకట్రావు 75,భార్య ఆదిలక్ష్మి 60పరిస్తితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం కృషి చేస్తున్నామన్నారు,ఎలుడుకు గల కారణాలు ఏంటో వెంటనే తెలుసుకోమని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు, ఆచంట నియోజక వర్గంలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఫైరింజన్లు రావడానికి చాలా సమయం పడుతోందని దాని కారణంగా చాలాసార్లు ఆస్తి నష్టం జరిగిందన్నారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆచంటలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు ఇప్పటికే స్థలం కేటాయించడం జరిగిందని త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

శ్రీ వై.ఎన్. కళాశాలలో గ్రంధాలయ ఉత్సవాలు ముగింపు

నరసాపురం, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ వై.ఎన్. కళాశాల యు.జి. గ్రంధాలయ విభాగం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జరుపుచున్న గ్రంధాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొన్న జరిగిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు బహుమతులు అందచేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ, 'నేటి తరమంతా మొబైల్స్ చూస్తూ సమయాన్ని గడుపుచున్నారని, అలా కాకుండా మీరు గ్రంధాలయాలకు వచ్చి పుస్తక పఠనం చేసినట్లైతే మీకు జ్ఞాపక శక్తితో పాటు, వ్రాసే విధానము, అక్షర విధానం, ఒత్తు తప్పులు, స్పెల్లింగ్ మిస్టేక్స్ అనేవి అర్థమవుతాయి అన్నారూవున మీరంతా రోజులో కొంత సమయాన్ని గ్రంధాలయాలకు ఇచ్చినట్లైతే మీ భవిష్యత్తు మరింత బావుంటుందని ' అన్నారు. ప్రధమ బహుమతి సన్ షైన్ స్కూల్ నుండి బి. సంజయ్, ద్వితీయ బహుమతి మిషన్ హైస్కూల్ నుండి ఎన్.డి.అభిరామి, తృతీయ బహుమతి శ్రీ వశిష్ట స్కూల్ నుండి పి.తేజస్విని, కన్సోలేషన్ బహుమతి ఎస్.ఎస్.ఎస్.మున్సిపల్‌హైస్కూల్‌నుండిఎ.భానుమతికి అందచేశారు. ఈకార్యక్రమంలో కళాశాలకోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘు రామారావు, జి.బి.మెంబర్ రెడ్డప్ప ధవేజీ,కళాశాల ప్రిన్సిపాల్ డా.చింతపల్లి కనకారావు, కళాశాల డీన్ డా.గంధం శ్రీ రామకృష్ణ, తెలుగు విభాగాధిపతి వై.వేంకటేశ్వర రావు,సంస్కృత విభాధిపతిరాలు డా.కె.వి.ఆర్.బి. వరలక్ష్మి, లైబ్రెరియన్ కోటయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కోర్టు వివాదాల్లో ఉన్న చెట్లు నరికేశారంటు పోలీసులను ఆశ్రయించిన బాధితులు

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: కోర్టు వివాదంలో ఉన్న స్థలంలోని టేకు చెట్లను నరికేశారని దీనిపై చర్యలు తీసుకోవాలని ఆస్థల యజమాని ఉంగుటూరు మండలం వెల్లమిల్లికి చెందిన దండమూడి నాగేశ్వరరావు పోలీసులను ఆశ్రయించాడు. తాడేపల్లిగూడెం మండలంపెదతాడేపల్లిలోని తనకు పూర్వికుల నుంచి సంక్రమించిన స్థలంలో టేకు చెట్లు ఉన్నాయని వాటిని దౌర్జన్యంగా నరికేశారని వాపోయాడు. అడ్డుకునేందుకు వెళ్లిన తనపై తమకు అనుమతులు ఉన్నాయని ఉంగుటూరు మండలం వెల్లమిల్లికి చెందిన కోరా చంద్రశేఖర్ అనుచరులు దౌర్జన్యానికి దిగారని ఆరోపించాడు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై వీఆర్వో పోతురాజును వివరణ కోరగా ఆటవిశాఖ అధికారులు టేకు చెట్లు నరికేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందని, కాని వివాదంలో ఉన్న స్థలం లో చెట్లు నరికారనే అంశంపై విచారణ చేస్తామన్నారు.

శ్రీవారి తెప్పోత్సవానికి శరవేగంగా ఏర్పాటు

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: చిన్న వెంకన్న తెప్పోత్సవానికి శ్రీవారి పుష్కరిణి సర్వాంగ సుందరంగా ముస్తాబవుతుంది క్షీరాబ్ధి ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 24వ తేదీన రాత్రి స్వామివారి తెప్పోత్సవాన్ని వైభవముగా నిర్వహించేందుకు దేవస్థానం భారీగా ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగా పుష్కరిణీ మధ్యలో ఉన్న మండపాన్ని, సాగర పరిసరాలను, తెప్పను, రంగులతో విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దుతున్నారు.

కవి,విద్యావేత్త సాయిరామ్‌కు సత్కారం

భీమడోలు,మేజర్ న్యూస్ : భీమడోలు శాఖా గ్రంధాలయంలో గత వారం రోజులుగా నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు ముగిసాయి. గ్రంథ పాలకులు కె.శ్రీనివాసరావు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు టి.వి.ఉమామహేశ్వరరావు, సామాజిక కార్యకర్త మండే సుధాకర్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను, వివిధ అంశాలలో పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా 130 మంది విద్యార్థులు విజేతలుగా గుర్తింపు పొందారు. ఈ క్రమంలో మంగళవారం భీమడోలు సంతపేటలోని ఒక వేదిక వద్ద గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా కవి ,విద్యావేత్త జె .సాయి రామ్ ను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ , గ్రంథ పాలకులు సంయుక్తంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు భీమడోలు జడ్పిటిసి తుమ్మగుంట భవాని రంగా ,ఎఎంసీ చైర్పర్సన్ ఇంజేటి నీలిమ ,భీమడోలు సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు పి సునీత మాన్సింగ్ ,భీమడోలు సిఐ -.బి.బి.రవికుమార్ భీమడోలు సొసైటీఅధ్యక్షులు రావిపాటి సత్య శ్రీనివాస్,వైసీపీ ప్రముఖులు రామకుర్తి నాగేశ్వరరావు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి ఇంటి స్థలం మంజూరయ్యేలా అధికారులు కృషి చేయాలి

భీమవరం, మేజర్న్యూస్ : అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి ఇంటి స్థలం మంజూరయ్యేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జగనన్న కాలనీలకు అవసరమైన భూసేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అర్హత కలిగి స్థలం మంజూరు కానీ వారు ఒక్కరు కూడా ఉండకూడదని స్పష్టం చేశారు. 90 రోజుల స్కీం కింద అర్హులైన వారి నుండి దరఖాస్తులను స్వీకరించి, అవసరమైన భూ సేకరణ ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. డివిజన్ల వారీగా పెండింగ్‌లో ఉన్నదరఖాస్తులను ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. సిద్ధాంతం, పెనుగొండ, తణుకు ప్రాంతాలలో భూ సేకరణ పై ఆరా తీశారు. పెద్దలంక లేఅవుట్ కు ప్రత్యామ్నాయ స్థలాన్ని చూడాలని తెలిపారు. ఇప్పటికే కేటాయించిన లేఔట్‌లకు వెళ్లడానికి అంగీకరించనివారి వివరాలను సేకరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఇ.కృష్ణవేణి,భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, తాడేపల్లిగూడెం ఆర్డిఓ కె.చెన్నయ్య, హౌసింగ్ ఇంచార్జ్ పీడీ డా.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

చిరుజల్లులతో ధాన్యం రైతుల ఆందోళన

భీమడోలు,మేజర్ న్యూస్ : మండలంలో ఉదయం కురిసిన వానల చిరుజల్లులు, ఆకాశంలో సాయంత్రానికి సైతం వీడని మబ్బులు ధాన్యం రైతులను ఆందోళనకు గురి చేసాయి. మంగళవారం సుమారు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 1700 ఎకరాల విస్తీర్ణంలో పండిన ధాన్యాన్ని ఆరుదల కోసం రోడ్లపై ఆరబెట్టారు. ఉదయం చిరుజల్లులు కురవడంతో వాటిని భద్రపరిచే ప్రయత్నంలో రైతులు తలమునకలయ్యారు. చిరుజల్లులు తిరిగి కురవకపోవడంతో కొంతవరకు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయాలపై భీమడోలు వ్యవసాయ అధికారి ఉషారాణి మాట్లాడుతూ మండలంలో 5000 ఎకరాల విస్తీర్ణంలో కోతలకు వరి పంట సిద్ధంగా ఉందన్నారు . వాతావరణం అనుకూలంగా లేని నేపద్యంలో కోతల కార్యక్రమాన్ని రెండు రోజులు పాటు వాయిదా వేయాలని రైతులకు సూచించారు రైతులు రోడ్లపై ఆరబోసిన ధాన్యాన్ని రైతులు భద్రపరచుకొని తిరిగి మరొక మారు ఆరబెట్టిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తరలించాలని కోరారు. ధాన్యం కొనుగోళ్ళకు అని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ద్వారకా తిరుమలలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: గ్రామంలోని సచివాలయం 1నందు స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకటరావు ఆదేశానుసారం."జగన్ ఎందుకు సీఎం కావాలి" పల్లెకు పోదాం" ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఏపీకి మళ్లీ జగన్ ఎందుకు ముఖ్యమంత్రి కావాలంటే రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని జగనన్నను గెలిపించాలని అన్నారు. ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు ప్రచార రాజ్ బోర్డును మండల నాయకులు ఆవిష్కరించారు గ్రామంలో గరుడ అల్వార్ సెంటర్ నందు పార్టీ జెండాను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జడ్పిటిసి చిగురుపల్లి శామ్యూల్, మండల యూత్ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి నాగేశ్వరావు,టౌన్ ప్రెసిడెంట్ అచ్యుత ఏసుబాబు, ఎంపీటీసీ 1 సూర్య కళ వెంకట శివాజీ, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్,సర్పంచ్ కుంట%శీ% స్వర్ణలత సతీష్,సచివాలయ కన్వీనర్ చిన్ని ,కోఆప్షన్ సభ్యులు భాష,ట్రస్ట్ బోర్డు సభ్యులు మానుకొండ సుబ్బారావు,సీనియర్ నాయకులు ఉక్కుర్తివెంకట్రావు, రవి యాదవ్,మరియు సచివాలయ సిబ్బంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.